ప్రజల మాట ప్రగతి బాట

# మానకొండూర్ నియోజకవర్గం



తిమ్మాపూర్ రూరల్: నేదునూరులో కారు గుర్తుకు ఓటేయాలని ప్రచారం చేస్తున్న సర్పంచ్ శంకర్, బీఆర్ఎస్ నాయకులు



మానకొండూర్ రూరల్: కొండపల్కలలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# రసమయిని గెలిపించుకుందాం..

- అభివృద్ధికి బాటలు వేద్దాం
- గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం
- పథకాలు వివరిస్తూ కారుగుర్తుకు ఓటేయాలని ప్రజలకు విజ్ఞప్తి



గన్నేరువరం: ఖాసీంపేటలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

శంకరపట్నం, నవంబర్ 27: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో డాక్టర్ రసమయి బాలకిషన్‌ను గెలిపించుకుని గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకుందామని బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారంలో ప్రజలను కోరారు. సోమవారం మండలంలోని మొలంగూర్, రాజాపూర్, చింతలపల్లి, మెట్‌పల్లి తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రసమయి బాలకిషన్‌తోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రతిపక్ష పార్టీల మాయమాటలు నమ్మవద్దని సూచించారు. అభివృద్ధి చేసే పార్టీని ఆదరించాలని కోరారు. కారు గుర్తుకు ఓటేసి డాక్టర్ రసమయిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. రసమయి గెలుపుకోసం మెట్‌పల్లి హనుమాన్ ఆలయంలో కార్యకర్తలు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంట మహిపాల్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పల్లె సంజీవరెడ్డి, ఆర్బీఎస్ జిల్లా సభ్యుడు అంతం తిరుపతిరెడ్డి పాల్గొన్నారు. కాగా, ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన తాడికల్ విండో చైర్మన్ కేతిరి మధూకర్‌రెడ్డి, లింగాపూర్ మాజీ సర్పంచ్ పొలవేని భిక్షపతి తిరిగి సొంత గూడు బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఉమ్మెంతల సతీశ్‌రెడ్డి, వంగల కిషన్‌రెడ్డి, కొయ్యడ కుమార్ యాదవ్, మోరె శ్రీనివాస్, పిన్‌రెడ్డి నర్సింహారెడ్డి, మేడుదుల ఐలయ్య, తిరుపతి పాల్గొన్నారు.

**తిమ్మాపూర్ మండలంలో..**

తిమ్మాపూర్ రూరల్, నవంబర్ 27: మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు మద్దతుగా విస్తృత ప్రచారం చేశారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లిన పార్టీ నాయకులు, కార్యకర్తలు.. తిమ్మాపూర్ మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు రసమయి బాలకిషన్ చేసిన కృషిని ప్రజలకు వివరించారు. అభివృద్ధి కొనసాగాలంటే ఆయనను మూడోసారి గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్‌ను నమ్మితే మళ్లీ తెలంగాణ అంధకారమవుతుందని హెచ్చరించారు. 30వ తేదీన జరిగే ఎన్నికల్లో ఈవీఎంలో రెండో నెంబర్ కారు గుర్తుపై ఓటు వేసి రసమయి బాలకిషన్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**గన్నేరువరంలో..**

గన్నేరువరం నవంబర్ 27: మండలంలోని పారువెల్ల, ఖాసీంపేట, గన్నేరువరం, మైలారం గ్రామాల్లో సోమవారం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు మద్దతుగా నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ను మూడోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంప వెంకన్న, నాయకులు, తిరుపతి రెడ్డి, మోహన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, చంద్రారెడ్డి, ప్రభాకర్, రాములు, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

**మానకొండూర్‌లో..**

మానకొండూర్ రూరల్, నవంబర్ 27: మండలంలోని కొండపల్కల, ముంజంపల్లి, వన్నారం, శ్రీనివాస్‌నగర్, వెల్ది, అన్నారం, వేగురుపల్లి తదితర గ్రామాల్లో సోమవారం బీఆర్ఎస్ ప్రచారం జోరుగా సాగింది. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లిన నాయకులు, కార్యకర్తలు, కారు గుర్తుకు ఓటు వేసి డాక్టర్ రసమయి బాలకిషన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కొండపల్కలలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు నల్ల వంశీధర్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బొల్లం శ్రీనివాస్ గౌడ్, మండల మహిళా అధ్యక్షురాలు బొంగొని రేణుక ఆధ్వర్యంలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



శంకరపట్నం: మెట్‌పల్లిలో రసమయికి మద్దతుగా ఆలయంలో పూజలు చేసిన బీఆర్ఎస్ నాయకులు

## ఎమ్మెల్యేగా రసమయి గెలుపు ఖాయం



తిమ్మాపూర్: కాంగ్రెస్ శ్రేణులను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న రావుల రమేశ్ తదితరులు

తిమ్మాపూర్, నవంబర్ 27: మానకొండూర్ ఎమ్మెల్యేగా డాక్టర్ రసమయి బాలకిషన్ గెలుపు ఖాయమని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రావుల రమేశ్ స్పష్టం చేశారు. మండలంలోని నేదునూరు, వచ్చునూరు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరగా, వారికి నుస్తులాపూర్‌లోని ఆయన నివాసంలో కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గాన్ని ఎంతగానో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించేందుకు కష్టపడాలని నూతనంగా చేరిన యువకులకు సూచించారు. కార్యక్రమంలో వచ్చునూర్ సర్పంచ్ ఉప్పులేటి ఉమారాణి, ఎంపీటీసీ కనకం కొమురయ్య, నాయకులు అందె సంతోష్, బేతి శ్రీనివాస్‌రెడ్డి, వంగాల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిక



తిమ్మాపూర్ రూరల్: బీఆర్ఎస్‌లో చేరిన పోరండ్లకు చెందిన యువకులతో కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, రావుల రమేశ్

తిమ్మాపూర్ రూరల్, నవంబర్ 27: మండలంలోని పోరండ్ల గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్తలు సోమవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గులాబీ కండువా కప్పుకొన్నారు. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై యువకులంతా బీఆర్ఎస్‌కు జై కొడుతున్నారని తెలిపారు. 30న జరుగబోయే ఎన్నికల్లో రసమయి బాలకిషన్‌కు అత్యధిక మెజార్టీ అందించేందుకు యువకులంతా ఇంటింటా తిరుగుతూ ప్రచారం చేయాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు రావుల రమేశ్, నాయకుడు రెడ్డి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లోకి బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ అనిల్



కేశవపట్నంలో పంజాల అనిల్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

శంకరపట్నం, నవంబర్ 27: బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ పంజాల అనిల్‌గౌడ్ కన్నాపూర్ గ్రామ సర్పంచ్ కాటం వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి బీఆర్ఎస్‌లో చేరారు. కేశవపట్నం ఎన్నికల ప్రచారంలో ఉన్న రసమయి ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇక్కడ బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు గంట మహిపాల్, కేశవపట్నం ఉప సర్పంచ్ గజెల్లి హన్మంతు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మేకల కుమార్, కన్నాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు నూనె శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

మానకొండూర్ రూరల్, నవంబర్ 27: కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని సదాశివపల్లి వై జంక్షన్ వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన సంగసాని రాజిరెడ్డి (56) అనే వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలు.. మానకొండూర్ మండలం సదాశివపల్లి (కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని) గ్రామానికి చెందిన సంగసాని రాజిరెడ్డి తన ఇంటి నుంచి అలుగునూరు గ్రామానికి చెందిన కముటం లచ్చయ్యతో కలిసి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా, వై జంక్షన్ సమీపంలో లారీ ఢీకొన్నది. ఇద్దరికి తీవ్ర గాయాలుకాగా, 108 వాహన సిబ్బంది క్షతగాత్రులను ప్రభుత్వ దవాఖానకు తరలించారు. సంగసాని రాజిరెడ్డి పరిస్థితి విషమంగా ఉన్నట్లు డాక్టర్లు చెప్పడంతో హైదరాబాద్‌కు తరలించారు. రాత్రి 11 గంటల సమయంలో ఆయన చికిత్స పొందుతూ మృతి చెందాడు. కముటం లచ్చయ్య కరీంనగర్‌లోనే చికిత్స పొందుతున్నాడు. మృతుడికి భార్య రాజవ్వ, ఇద్దరు కుమారులు ఉన్నారు.

## కార్తీక పౌర్ణమి వేళ ఆలయాలు కిటకిట

తిమ్మాపూర్, నవంబర్ 27: కార్తీక పౌర్ణమి సందర్భంగా సోమవారం మండల వ్యాప్తంగా ఆలయాలు కిటకిటలాడాయి. భక్తులు తెల్లవారుజాము నుంచే ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయాల్లో అభిషేకం నిర్వహించగా.. అర్చకులు వేదమంత్రోచ్ఛారణల మధ్య ఆశీర్వచనం చేశారు. ఆలయాలు, ఇండ్లల్లో మహిళలు దీపారాదన చేశారు.

**నేత్రపర్వంగా సహస్ర దీపోత్సవం**

శంకరపట్నం, నవంబర్ 27: కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా మండలంలోని శైవాలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు ఉసిరి, తులసీ చెట్ల వద్ద దీపాలు వెలిగించారు. వంకాయగూడెం అయ్యప్ప కాలనీలోని అయ్యప్పస్వామి ఆలయం, ఎరడపల్లి, చింతలపల్లి, మెట్‌పల్లి, ఆముదాలపల్లి, కేశవపట్నం భవానీ శంకర ఆలయం, తదితర ఆలయాల్లో సోమవారం రాత్రి మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ఆలయాల ఆవరణలో లింగాకారంలో సహస్ర దీపాలంకరణ చేసి భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. అలాగే కొత్తగట్టు శ్రీమత్స్యగిరీంద్ర స్వామి ఆలయంలో మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో సహస్ర దీపాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.



తిమ్మాపూర్: ఎల్ఎండీ శివాలయంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు